# సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యనందించాలి



మాట్లాడుతున్న ఈసీఈ విభాగాధిపతి ప్రభాకర్

**కరీంనగర్ రూరల్:** అధ్యాపకులు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యత కలిగిన విద్యను అభ్యసించాలని జేఎన్‌టీయూ కొండగట్టు ఈసీఈ విభాగతిపతి బి.ప్రభాకర్ అధ్యాపకులకు సూచించారు. శుక్రవారం బొమ్మకల్ గ్రామ శివారులో గల ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలోఈసీఈ డిపార్ట్ మెంట్, ఎస్ఈఈఆర్ అకాడమీ వారు కలిసి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు వీఎల్ఎస్ఐ టెక్నాలజీ పైన మెలకువలను, తగిన సూచనలు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యత మెరగుపడుతుందన్నారు. ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎస్ఈఈఆర్ అకాడమీ సీనియర్ టెక్నికల్ టీమ్ లీడర్స్ వంశీ చక్రధర్, పరమేశ్వర్‌రావుకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి రాజారావు, కన్వీనర్ వి మహేందర్, కలాశాల పరిపాల అధికారి ఎస్ రాధాకృష్ణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.